షారుక్ ఖాన్‌కు బెదిరింపులు

8 లో..


తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY


ఇదండీ..కబురు..




సంపుటి : 22 సంచిక : 332 | శుక్రవారం నవంబర్ 08 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5




# సీఎం రేవంత్ యాదాద్రి పర్యటన షెడ్యూల్..

కబురు, హైదరాబాద్ నవంబర్ 7
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం(నవంబర్ 8, 2024) యాదాద్రిలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు హెలికాప్టర్?లో బేగం పేట విమానాశ్రయం నుంచి యాదాద్రికి సీఎం బయల్దేరుతారు. 9.20 నిమిషాలకు యాదగిరిగుట్టకు చేరుకుంటారు. 10.05 నుంచి 11.15 మధ్యలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోనున్నారు. 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు YTDA, యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులను సీఎం స్వయంగా సమీక్షించనున్నారు.

### పాదయాత్ర ఎన్ని గంటలకు స్టార్ట్ అయితదంటే..

మిషన్ భగీరథలో భాగంగా సిద్దిపేట జిల్లా మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో 500 గ్రామాలకు మంచినీటిని అందించడానికి రూ. 210 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే పైప్?లైన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనికి సంబంధించిన పైలాన్?ను యాదగిరిగుట్టలో ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 1.30 మధ్యలో మధ్యాహ్న భోజనం చేస్తారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో సంగెం గ్రామం చేరుకుంటారు.

మధ్యాహ్నం 2.10కి సంగెం గ్రామానికి సీఎం వెళతారు. 2.10 నుంచి 3 గంటల వరకూ వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి నుంచి సంగెం, భీమలింగం వంతెన వరకు 'మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్ర' పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తారు. మూసీ పునరుజ్జీవం ఎంత ఆవశ్యకమో చెప్పేందుకు వాడపల్లి నుంచి తాను పాదయాత్ర చేస్తానని, నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకునేందుకు తనతో కలిసి కేటీఆర్, హరీశ్?రావు, ఈటల రాజేందర్ నడుస్తారా అని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేసిన విషయం తెలిసిందే.



# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

» పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి » ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు » దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు » సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి » ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు » పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కబురు, హైదరాబాద్ నవంబర్ 7
రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు.

మిగతాద్ది 2 లో

# బెంగళూరుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్..

## - చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం



కబురు, హైదరాబాద్ నవంబర్ 7
హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. నేటి నుంచి రెండు రోజుల పాటు ఆ నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు.

02

# రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?

కబురు, హైదరాబాద్ నవంబర్ 7 " రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు.

02





# "ఒకేఒక్కడు రేవంత్ రెడ్డి"అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన పీసీసి చీఫ్

కబురు, హైదరాబాద్ నవంబర్ 7
రచయిత వేణుగోపాల్ రెడ్డి, విజయ్ ఆర్కేలు రచించిన "ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి" అనే పుస్తకాన్ని గురువారం రోజున గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి,నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డని గుర్తు చేశారు.శుక్రవారము ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు.ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయ్ ఆర్కేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# త్వరలో ఆటమ్‌బాంబు పేలబోతోంది - మంత్రి పొంగులేటి



కబురు,వరంగల్: నవంబర్ 7
త్వరలో ఆటమ్‌బాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ.. "తప్పు చేసిన వాళ్లకు నాటుబాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఆటమ్‌బాంబు పేలబోతోంది.

02

# వాతావరణంలో ఎలాంటి మార్పు రాలేదు

» ఇంకా దిగజారుతున్న గాలిలో నాణ్యత
» పంట వ్యర్థాలను తగలబెడితే రెట్టింపు జరినామానాలు



కబురు,న్యూఢిల్లీ,నవంబర్ 7
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది.

02

# సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా?



కబురు, హైదరాబాద్ నవంబర్ 7
కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదని భారాస నాయకులు సర్పంచలతో ధర్నాలు, ఆందోళనలు చేయించడంపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించడం లేదంటూ పలువురు సర్పంచుల ఆత్మహత్యలకు భారాస నాయకులు కారణం కాదా? అని నిలదీశారు. కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లించకుండా సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు అదే భారాస నాయకులు సర్పంచులతో ధర్నాలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచులకు చెల్లించాల్సిన దాదాపు రూ.1300 కోట్లు దారి మళ్లించి ఇతర అవసరాలకు వాడుకుంది గత ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు సర్పంచులపై దొంగ సానుభూతి కనబరుస్తున్న విషయం ప్రజలకు కూడా తెలుసన్నారు. భారాస నాయకుల తీరు చూస్తుంటే దొంగే దొంగ అని అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.

02

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# ట్రంప్‌కే అమెరికా పట్టం




అంచనాలను మించిన విజయం ఇది. హోరాహోరీ పోరన్న సర్వేల జోస్యాన్ని తలకిందులు చేసిన ఫలితం ఇది. నవంబర్ 5 జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇటు పాపులర్ ఓటులోనూ, అటు ఎలక్టోరల్ ఓటులోనూ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ తిరుగులేని ఆధిక్యం సంపాదించారు. ప్రత్యర్థి, డెమోక్రాటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందనంత దూరంలో నిలిచి, అమెరికా 47వ అధ్యక్షుడిగా పీఠం ఖరారు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి కావడానికి మరింత సమయం పట్టనున్నప్పటికీ, ఇప్పటికే ఎలక్టోరల్ కాలేజ్‌లో కావాల్సిన 270 సీట్ల మెజారిటీని ఆయన దాటేశారు. పన్ను తగ్గింపు సహా ప్రజాకర్షక వాగ్దానాలు, కట్టుదిట్టమైన వాణిజ్య షరతుల విధానం, వలసదారులకు అడ్డుకట్ట లాంటి వాటితో అమెరికాను మళ్ళీ అగ్రస్థానానికి తీసుకువెళతానన్న ట్రంప్ మాటలను అమెరికన్లు విశ్వసించారు. అందుకే, గడచిన రెండు అధ్యక్ష ఎన్నికల్లోనూ ఫలితాన్ని హైజాక్ చేశారంటూ గెలిచిన పార్టీపై ఓడిన పార్టీ చేస్తూ వచ్చిన ఆరోపణలకు ఈసారి తావివ్వకుండా అఖండ విజయం అందించారు. ఇక, తమిళనాడుతో బంధమున్న కమల గెలవకున్నా, తెలుగు మూలాలున్న మనమ్మాయి ఉష భర్త జె.డి. వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవడం భారతీయులకు ఊరట నిచ్చింది.రెండుసార్లు అభిశంసనకు గురై, అనేక క్రిమినల్ కేసులను ఎదుర్కొంటూ, ఒక దశలో అధ్యక్ష పదవికి పోటీ చేయడానికీ అనర్హులవుతారనే ప్రచారం నుంచి పైకి లేచి, 900 పైగా ర్యాలీలతో తమ పార్టీకి తిరుగులేని విజయం కట్టబెట్టడం ట్రంప్ సృష్టించిన చరిత్ర. అలాగే, ఎప్పుడూ డెమోక్రాటిక్ పార్టీకే మద్దతుగా నిలిచే మైనారిటీ ఓటర్లను పెద్ద సంఖ్యలో ఆకర్షించి, అమెరికా దేశీయ రాజకీ యాల్లో కొత్త రాజకీయ పునరేకీకరణకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ డెమోక్రాట్లకు మద్దతుగా నిలుస్తూ వచ్చిన భారతీయ అమెరికన్లు సైతం ఈసారి ఎక్కువగా రిపబ్లికన్ల వైపే మొగ్గడం విశేషం. పీడిస్తున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిరుద్యోగం నుంచి ట్రంప్ బయట పడేస్తారనే ప్రజా భావన కలిసొచ్చింది. ఎన్నికల ప్రచారంలో జరిగిన హత్యాయత్నాల సానుభూతి సరే సరి. ఇలాంటివన్నీ ట్రంప్‌కు అనుకూలించి, కమల అధ్యక్ష పదవి ఆశలను తలకిందులు చేశాయి. ఉదారవాదులు ఎంత వ్యతిరేకించినా విజయం ట్రంప్‌నే వరించింది.మహిళల అబార్షన్ హక్కుకు అనుకూలంగా కమల నిలబడడంతో స్త్రీలు ఆమెకు బ్రహ్మరథం పడతారని భావించారు. అది కొంతమేర జరిగింది కానీ, అధ్యక్ష పదవి అందుకోవడానికి అదొక్కటే సరిపోలేదు. శ్వేత మహిళల్లో గతంతో పోలిస్తే కమలకు కొంత మద్దతు పెరిగింది. అయితే, ఆఖరికి ఆ వర్గంలోనూ ట్రంప్‌కే అధికశాతం ఓట్లు పడ్డాయి. మొత్తం మీద పురుషుల్లో అధికంగా ట్రంప్‌కూ, మహిళల్లో ఎక్కువగా కమలకూ ఓటు చేశారని తొలి లెక్క. మహిళా నేత ఏలుబడికి అమెరికా సమాజం ఇప్పటికీ సిద్ధంగా లేదనీ, గతంలో హిల్లరీ క్లింటన్‌కైనా, ఇప్పుడు కమలకైనా ఎన్నికల ఫలితాల్లో ఈ లింగ దుర్విచక్షణ తప్పలేదనీ వినిపిస్తున్నది అందుకే. ఇక, గతంలో పెద్దగా ఓటింగ్‌లో పాల్గొనరని పేరున్న యువ, పురుష ఓటర్ల వర్గం ఈసారి పెద్దయెత్తున వచ్చి ఓటేయడం,ముఖ్యంగా శ్వేత జాతీయుల్లో అత్యధికులు ట్రంప్‌కే పట్టం కట్టడం గమనార్హం. ఒక్క నల్ల జాతీ యుల్లో మాత్రమే 78 శాతం మంది పురుషులు, 92 శాతం మంది స్త్రీలు కమలకు ఓటేశారు. అమెరికన్ సమాజంలోని కనిపించని నిట్టనిలువు చీలిక, వర్ణవిచక్షణకు ఇది ప్రతిబింబమని ఓ వాదన. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం, సెనేట్‌లో రిపబ్లికన్ పార్టీ పూర్తి నియంత్రణ సాధించడం అమెరికా రాజకీయాల్లో అతి పెద్ద మలుపు. 2016లో తెలియకున్నా ఇప్పుడు మళ్ళీ పట్టం కడుతున్నప్పుడు ఆయన వ్యవహారశైలి సహా అన్నీ తెలిసే అమెరికన్లు ఆ నిర్ణయం తీసు కున్నారు. ఇప్పుడిక సెనేట్‌పై పట్టుతో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజాస్వామ్యయుతంగా ప్రపంచానికి కట్టుబడిన అగ్రరాజ్య విధానం నుంచి పూర్తి భిన్నంగా అమెరికాను ట్రంప్ కొత్త మార్గం పట్టిస్తారని ఒక విశ్లేషణ. అమెరికా జాతీయ ప్రయోజనాల దృక్కోణం నుంచే ప్రపంచాన్ని చూడడం ట్రంప్ పద్ధతి. వాణిజ్య ప్రయోజనాలే గీటురాయిగా ఆయన ముందుకు సాగవచ్చు. అలాగే, ఉక్రెయిన్‌కు సైనిక సాయం ఆపి, ఆక్రమణ జరిపిన రష్యాతో శాంతి చర్చలు జరపాలన్న ట్రంప్ వైఖరి పర్యవసానం యూరప్ అంతటా ఉంటుందని అక్కడి దేశాలు బెంగపడుతున్నాయి.భారత్‌కు సంబంధించినంత వరకు ట్రంప్ ఎన్నిక శుభవార్తే. నిజానికి, ప్రస్తుత డెమోక్రాట్ల హయాంలోనూ అమెరికా - భారత సంబంధాలు బాగున్నాయి. అయితే, భారత ప్రధాని మోదీతో ట్రంప్ చిరకాల మైత్రి వల్ల రానున్న రిపబ్లికన్ ప్రభుత్వ ఏలుబడి మనకు మరింత సానుకూలంగా ఉంటుందని ఆశ, అంచనా. ఇతర దేశాల సంగతికొస్తే... ట్రంప్ ఎన్నిక ఇరాన్, బంగ్లాదేశ్ లాంటి వాటికి కష్టాలు తెస్తే, ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ లాంటి వారికి ఆనందదాయకం. కమల గద్దెనెక్కితే బాగుండనుకున్న చైనా, ఉక్రెయిన్‌ల ఆశ నెరవేర లేదు. అమెరికాలోని దాదాపు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపుతానంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ట్రంప్ రానున్న జనవరిలో అధికారం చేపడుతూనే ఆ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్టు ఆయన అధికార ప్రతినిధులు బుధవారమే తేల్చేశారు. అంటే, ఆది నుంచి ట్రంప్ దూకుడు చూపనున్నారన్న మాట. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ అధికార క్రమాన్నే మార్చేయాలని చూస్తున్న ఆయన ధోరణి అమెరికానూ, మిగతా ప్రపంచాన్నీ ఎటు తీసుకువెళుతుందో వేచి చూడాలి. సమస్యల్ని పరిష్కరి స్తానంటూ ఎన్నికల నినాదం చేసిన ట్రంప్ కొత్తవి సృష్టిస్తే మాత్రం కష్టమే!

# రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?

మొదటిపేజీ తరువాయి

ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు."జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, భాజపా ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కారు రేసింగ్‌ను ఏర్పాటు చేశాం. ఫార్ములా-1 రేసింగ్‌ను నిర్వహించేందుకు అనేక దేశాలు పోటీ పడతాయి. అయితే, దానిని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు అంగీకరించకపోవడంతో ఫార్ములా-ఈ రేసింగ్‌కు మొగ్గు చూపాం. ఫార్ములా-1 రేసింగ్ తొలిసారి 1946లో జరిగింది. ఈ రేస్ నిర్వహణకు అనేక దేశాలు పోటీపడతాయి. భారత్‌లో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహించాలని 2003లోనే చంద్రబాబు ఆశించారు. కానీ, నిర్వాహకులు సుముఖత చూపించకపోవడంతో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మళ్లీ నేను వాళ్లతో మాట్లాడాను. అయినా ప్రయోజనం లేకపోయింది. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలతో నిర్వహించే ఫార్ములా-ఈ కారు రేసింగ్ నిర్వహించాం.1984లో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు దిల్లీలో జరిగాయి. వాటి కోసం రూ.70,608 కోట్లు ఖర్చు చేశారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రభుత్వాలు ఖర్చు చేయడం సర్వసాధారణం. కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది. దాంతో పోల్చుకుంటే ప్రస్తుతం నిర్వహణ వ్యయం దాదాపు పది.. పదిహేను రెట్లు పెరుగుతుంది. కానీ, ఓ మంచి ఉద్దేశంతో హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే.. దానిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోంది. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారు.మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డిపై పెట్టాలి. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారు. అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# వాతావరణంలో ఎలాంటి మార్పు రాలేదు

మొదటిపేజీ తరువాయి

ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్దమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

# సర్పంచులను రోడ్ల మీదకు తెచ్చింది భారాస కాదా?

మొదటిపేజీ తరువాయి

"అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆందోళన చేసి.. సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ఇచ్చారు. అప్పట్లో రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొడుతున్నారని శోకాలు పెట్టిన చరిత్ర భారాస నేతలది. ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికల్లో నిల్చుని సర్పంచులుగా గెలిస్తే వారికి గులాబీ పార్టీ జీవితంలో మర్చిపోలేని బహుమతి ఇచ్చింది. సర్పంచులకు రావాల్సిన బకాయిలను విడతల వారీగా విడుదల చేస్తాం. మాజీ సర్పంచులు ఎవరూ భారాస నాయకుల రెచ్చగొటటే మాటలు నమ్మొద్దు. ధర్నాలు, ఆందోళనలు చేయొద్దు" అని మంత్రి కోరారు.

# ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు...

బోయిన్ పల్లి నారాయణ పాఠశాల లో వార్షిక క్రీడోత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా డి-జి.ఎం గోపాల్ రెడ్డి ఎ.జి.ఎం, పురుషోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.వీరు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ క్రీడోత్సవాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు చదువుతో సమానంగా నిర్వహించటం విద్యార్థులలో ఆసక్తిని కల్గిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ్ను-లు డి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బబిత, హరికృష్ణ ,అకడమిక్ డీన్ హేమలత, పి.ఇ.టి నరేందర్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాభారతిలో పనులు పరిశీలించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కళాభారతి లో చేపడుతున్న మరమ్మతులను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.కళాభారతిలో రూ.11 లక్షలతో స్టేజ్ వాల్, సౌండ్ ప్రూఫ్ ఎకోస్టిక్, రూఫ్ షీట్స్, డ్రెస్సింగ్ రూమ్, సీలింగ్, కుర్చీల మరమ్మతులు, ఎలక్ట్రికల్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారు.గురువారం కలెక్టర్ ఈ పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈనెల 12 సాయంత్రంలోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్, అదనపు కమిషనర్ సువార్త,

# బెంగళూరుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్..

## - చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం

మొదటిపేజీ తరువాయి

హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది.

# త్వరలో ఆటమ్‌బాంబు పేలబోతోంది

మొదటిపేజీ తరువాయి

జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారు. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం చుట్టం కాదు. రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. తప్పు చేయనివాళ్లు ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు.వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యానికి 11 నెలలు నిండాయని చెప్పారు.

# అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం...



– సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్..

కబురు న్యూస్,బోధన్ నవంబర్07..
భారత దేశంలో విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఎంతో మంది విప్లవకారులు తమ అమూల్యమైన నిండు ప్రాణాలను అర్పించారని వారందరిని స్మరిస్తూ నవంబర్ 1 నుండి వారం రోజులపాటు సంస్మరణ వారోత్సవాలను జరపాలని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం అమరవీరుల వారోత్సవాన్ని బోధన్ పట్టణంలోని తట్టికోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీ, పీడనలు లేనటువంటి సమాజ స్థాపనకై ఎంతోమంది ఉన్నత చదువులను, సుఖవంతమైన జీవితాలను వదిలిపెట్టి తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగాలు చేశారని కొనియాడారు. అమరవీరులు మనకందించిన పోరాట స్పూర్తితో వారు ఆశించిన నూతన ప్రజాసామిక విప్ల ఉద్యమాన్ని నిర్మించడమే మనం వారికి అందించే నిజమైన నివాళులని తెలిపారు. ముందుగా అమరవీరులను స్మరిస్తూ ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పడాల శంకర్, బి.సాయిలు, బి. నాగమణి, బిపాషా బేగం, డి.పోశెట్టి, అరుణ, రాజు, పోశెట్టి, సాయిలు, లక్ష్మీ, శ్రీను, లక్ష్మన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ప్రీమియర్ లీగ్ ప్రారంభం



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 07 :



ఆర్మూర్ పట్టణం లోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్ లో భాగంగా విద్యార్థులందరికి రకరకాల క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జీఎం గోపాలరెడ్డి,ఎంఈవో రాజ గంగారాం,ఏజీఎం శివాజీ పాల్గొని మాట్లాడుతూ,నారాయణ విద్యాసంస్థలు చదువులోనే కాదు అన్ని రంగాలలో ముందుంటాయని తెలిపారు. విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు అవసరమని తెలిపారు. ఈ ఆటలలో పాఠశాల కో ఆర్డినేటర్స్ నరేష్,ఆజిమ,కల్పన,పాఠశాల డీన్ సందీప్ ,శైలజ ,స్రవంతి,పాఠశాల ఏవో నవీన్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పనులను పరిశీలించిన మున్సిపల్ అధికారులు...



కబురు న్యూస్,బోధన్ నవంబర్07..
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా 17.50 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ ఏ.ఈ. శ్రీనివాస్, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి లు పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించే మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కోసం నిర్మించే ట్యాంకు, కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. మిగిలిన మరమ్మతుల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు నగేష్ బాబు, నాయకులు మారయ్య, రాములు, ఇంద్రకరణ్, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉన్నారు.

# 108లో జుమీ ఉద్యోగాలకు దరఖాస్తులు

కబురు న్యూస్,బోధన్ నవంబర్07..
108 అంబులెన్సులో (EMT) మెడికల్ టెక్నీషియన్ గా ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ మధు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని 108 అంబులెన్స్ లో మెడికల్ టెక్నీషియన్ గా పనిచేయుటకు బీఎస్సీ బీజడ్సి, బీఎస్సీ, నర్స్, ఎఎన్ఎం, జీయన్ఎం బి-ఫార్మసీ, డీ-ఫార్మసీ, డిఎంఎల్ టీ, ఎంఎల్ టీ చదివిన వారు అర్హులని తెలిపారు. 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలోని 7వ అంతస్తులో గల 108కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత ఓరిజనల్, జీరాక్స్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9100799161, 8074652252 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఆన్ లైన్ సేవలు పునరుద్దరించాలి... ఏ.ఐ.ఎఫ్.టి.యూ.నాయకులు..

కబురు న్యూస్,బోధన్ నవంబర్ 07..




ఆన్ లైన్ సేవలు పునరుద్దరించాలని బోధన్ కార్మిక శాఖ అధికారి నరేంద్రరాజు కు భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఏ.ఐ.ఎఫ్.టి.యూ. ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గత 3 నెలల నుండి క్లెయిమ్స్ కు సంబందించిన ఆన్ లైన్ సేవలు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మంతట నిలిపివేయడంతో ఒక ఏడాది లోపు మ్యారేజ్ గిఫ్ట్స్, మెటర్నిటీ బెనిఫిట్ లు క్లయిమ్స్ చేసుకునే క్రమంలో ఆన్ లైన్ సేవలు నిల్పివేయడంతో కార్మికులు నష్టపోతారని వారు తెలిపారు. ఒక సంవత్సరం దాటిన సమయం పొడగించి మ్యారేజెస్, మెటర్నిటీ కి అవకాశం, అలాగే అతర్టిసిషన్ ఇబ్బందులను తొలగించి సమస్యలు పరిష్కరించి ఆన్ లైన్ సేవలు పునరుద్దరించాలని ఈ సందర్భంగా వినతి లో కోరారు. జిల్లా కన్వీనర్ కుర్తె లింగం, నాయకులు గంగాధర్, శ్రీను, కార్మికులు ఉన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి...



– సబ్ కలెక్టర్ వికాస్..

కబురు న్యూస్,బోధన్ నవంబర్07..
బోధన్ డివిజన్ లోని మండలాలలో సంబంధిత అధికారులు చేపట్టే సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సంబంధిత అంశాలలో సమగ్ర సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. సమాచార సేకరణలో భాగంగా 06 నవంబర్ నుండి ఇంటింటి గృహ సర్వే ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో సర్వే చేసే సిబ్బంది (ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు) బోధన్ డివిజన్ లోని ఇంటింటికి తిరిగి తగు వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి గృహస్తుడు, గృహస్తురాలు సిబ్బందికి సహకరించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జిలకర్ నయన్ కు జేసీఐ ఇండియా జోన్-12 కోఆరినేటర్ గా నియామకం




కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 07 :
జిలకర్ నయన్ కు జేసీఐ ఇండియా జోన్ -12 , 2025 కోఆరినేటర్ గా నియామిస్తూ జోన్ అధ్యక్షులు నియామక పత్రం అందజేశారు. హైదరాబాద్ లో జేసీఐ ఇండియా జోన్ 12, 2025 నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. జేసీఐ ఇందూర్ కు చెందిన పూర్వ అధ్యక్షులు జీలకార్ నయన్ కు జేసీఐ వారోత్సవాల, గ్రీటింగ్స్ కోఆర్డినేటర్ గా స్థానం లభించింది. 2024 లో ఉత్తమ జేసీఐ వారోత్సవాల కోఆర్డినేటర్ గా ప్రతిభ కనబరిచినందుకు 2025 జోన్ అధ్యక్షులు చతుర్వేది వుటుకూరు,2024 జోన్ అధ్యక్షులు గోవింద్ కంకాని నయన్ కు వారోత్సవాల,గ్రీటింగ్స్ కోఆర్డినేటర్ గా స్థానం కలిపించి నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ రుమల్ల,పూర్వ జాతీయ అధ్యక్షులు శిరీష్ దండు,2025 ఎన్నికైన జోన్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్,దిలీప్,సంకేత్,కార్యదర్శి జయంత్ శెట్టి,నూతన కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 7



బాన్సువాడ పట్టణంలోని జిఎంఆర్ గార్డెన్ లో పట్టణానికి చెందిన జొన్న శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహానికి గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్,మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, నాయకులు బధ్యానాయక్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ సొసైటీ చైర్మన్





కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 7
నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామంలో పెద్దమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి దయతో ప్రజలు,రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీమండల అధ్యక్షులు నందు పటేల్,మాజీ సర్పంచ్ అరిగే సాయిలు,నరేష్,సాయాగౌడ్ , నరేందర్ గౌడ్, రాములు,గంగారాం, నరేష్ పటేల్, ధర్మయ్యగ్రామస్థులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి రోషన్ లాల్ బోరా సస్పెన్షన్

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, నవంబర్ 07 :



భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ అర్బన్ కంఠేశ్వర్ మండల అధ్యక్షుడు రోషన్ లాల్ బోరాను సస్పెండ్ చేస్తూ,గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఓ కుటుంబాన్ని వేధించి తండ్రీ కూతురి ఆత్మహత్యకు కారణమయ్యాడనే ఆరోపణల నేపథ్యంలో ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి గురువారం ప్రకటన విడుదల చేశారు.పార్టీ పటిష్టతకు భంగం కలిగించేలా వ్యవహరించిన కారణంగా రోషన్ పై సస్పెన్షన్ వేటు వేశామని,ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు.

# కుటుంబ సర్వేను పక్కాగా నమోదు చేయాలి.. ఇంచార్జ్ కమిషనర్



కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 7
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన కుటుంబ సర్వేకు ప్రజలు సర్వేకు సహకరించాలని ఇంచార్జ్ కమిషనర్ వేణుగోపాల్ అన్నారు.. గురువారం పట్టణంలోని 47 వ వార్డులో ఇంటింటికి సర్వేలో భాగంగా అధికారులతో స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేకు ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, తమ ఇంటికి వచ్చే ఎన్యుమమరేటర్స్ కు తమ కుటుంబం యొక్క పూర్తి వివరాలను తెలియజేసి సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, స్థానిక కౌన్సిలర్ గేరిగింటి స్వప్న లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్, ర్యాగింగ్ పై ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కొత్తపల్లి, నవంబర్ 07 కబురు న్యూస్



కొత్తపల్లి పట్టణం లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు నార్కోటిక్ డ్రగ్స్, ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకటరమణ మాట్లాడుతు డ్రగ్స్ తీసుకోవద్దని, దాని బారిన పడి విద్యార్థులు బంగారు పాడుచేసుకోవద్దని అన్నారు. తదుపరి ఎసిపి మాధవి మాట్లాడుతు కళాశాల లో జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బంది పెట్టవద్దని, స్నేహ పూర్వకంగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రదీప్, కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీర రెడ్డి, కొత్తపల్లి పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలు...






**కబురు న్యూస్ ఆర్మూర్ నవంబర్ 7**

ఎర్గట్ల మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామంలో జగద్గురువు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ జన్మదిన నవంబర్ 11 సందర్భంగా నవంబర్ 1 నుండి 11 వ తేదీ వరకు పత్రీజీ జన్మదిన సంబరాల్లో భాగంగా 7వ రోజు ఎరుగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో అయం సహిత మహాకరణ శాఖాహారా ర్యాలీ, ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి జ్ఞానదాతగా ధ్యాన,జ్ఞాన ఋషి ధ్యానరత్న శ్రీ మిట్ట మనోహర్ హైదారాబాద్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. ధ్యాన విశిష్టతను తెలియజేశారు. ధ్యాన కార్యక్రమాన్ని గోదావరి పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణ కర్తలు సుశీల మాల్యాద్రి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా పిఎస్ఎస్ఎం నిజామాబాదు జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయికృష్ణ రెడ్డి హాజరై మాట్లాడుతూ,ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలని వివరించారు. ఈ సందర్భంగా 300 మంది ధ్యానులకు భోజన ఏర్పాట్లు చేశారు. ధ్యానం వల్ల ఆనందం, ఐశ్వర్యం ధ్యానం వల్ల ఆరోగ్యం కలుగుతుందని,ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు దయానంద్, లక్ష్మణ్ ,శ్రీనివాస్, సుదర్శన్, అమృత్తరావు, రాజిరెడ్డి, ప్రదీప్,కిష్టయ్య, పెర్కిట్ రమేష్,చిన్నయ్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు






**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్...**

**కలెక్టర్ తో కలిసి చంద్రాయణపల్లి కొనుగోలు కేంద్రం తనిఖీ...**

**ఇంటింటి సర్వే, ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష...**

**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 07 :**
ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి,రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్ తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి గురువారం ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శరత్ తనిఖీ చేశారు. రైతులను పలుకరించి,ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా,ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు రోజుల తరబడి వేచిచూడాల్సి పరిస్థితి ఉత్పన్నం కాకుండా,ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించాలని,రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సన్నరకం,దొడ్డురకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు రకం, సన్నరకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని,కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని,కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాలలో గోడౌన్లను గుర్తించాలని అన్నారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 433772 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయగా,అందులో అత్యధికంగా 3.71 లక్షల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని ప్రత్యేక అధికారికి వివరించారు. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని,ఇందులో 80 శాతానికి పైగా సన్న ధాన్యం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల నుండి సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 673 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 439 కేంద్రాలను,దొడ్డురకం ధాన్యం కొనుగోళ్ల కోసం 234 కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ప్రస్తుతం 370 కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. బోధన్,బాన్సువాడ ఏరియాలలో మరో మూడు వారాల వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగనుండగా,బాల్కొండ తదితర ప్రాంతాలలో పంట దిగుబడులు కొంత ఆలస్యంగా వచ్చినందున డిసెంబర్ 15 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాల్సి వస్తుందని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.



**నిర్ణీత గడువు లోపు ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి**

**ప్రత్యేక అధికారి శరత్...**

ఆర్థిక, సామాజిక, రాజకీయ,విద్య,ఉపాధి,కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. స్థానిక రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వే ప్రగతిని సమీక్షించారు. ప్రతి నివాస గృహాన్ని ఎన్యూమరేటర్లు సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పక్కాగా కుటుంబ వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సర్వే ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని,తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోపే సర్వే పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతిరోజూ సగటున 15 ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలను సేకరించేలా చూడాలన్నారు. ఇంటింటి సర్వే,ఆన్లైన్ లో వివరాల నమోదు ప్రక్రియలను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 9 నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లను అన్నివిధాలుగా సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా 3247 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి,అంతే సంఖ్యలో ఎన్యూమరేటర్లను నియమించామని,పర్యవేక్షణ కోసం 356 మంది సూపర్వైజర్లను నియమించామని వివరించారు. నిర్దిష్ట గడువులోపు సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేక అధికారి వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్,డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్,డీసీఓ శ్రీనివాస్,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్07..**
రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సాయిలు(41) ఎడపల్లి శివారు వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనదారుడు సాయిలు తలకు తీవ్ర గాయ్యాలయ్యాయి. వెంటనే క్షతగాత్రున్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సాయిలు భార్య పెళ్ళికొండ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డి తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ ను సన్మానించిన బార్ అసోసియేషన్




**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,నవంబర్ 07 :**
నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ఇటీవల నియమితులైనటువంటి న్యాయవాది నరేందర్ ను గురువారం రోజు నిజామాబాద్ బార్ అససియేషన్ లో . శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాది గా ఉన్న నరేందర్. భవిష్యత్తులో అనేక మైనటువంటి పదవులు అధిరోహించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్,పాటు సీనియర్ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్ న్యాయవాది పిల్లి శ్రీకాంత్,నారాయణదాసు,పరుచూరి శ్రీధర్, నారాయణ, పులి జైపాల్, ఆర్ఎస్ ఎల్ గౌడ్, కేశవులు,సుదర్శన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి... కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 7**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని 13వ వార్డులో కులగణన సర్వే కోసం ఇంటింటికి స్టిక్కర్లను అధికారులు అతికించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కులగణన సర్వే కోసం వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ ,సుదర్శన్, రమేష్, ఆర్పి వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం.. మధు కుమార్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 7**
ఈఎంఆర్ఐ వీల్ హెల్త్ సర్వీసెస్ సంస్థ 108 లో ఉద్యోగాల నియామకాల కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మధుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9 తేదీన కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు, మెడికల్ టెక్నీషియన్ అభ్యర్థులు తమ ఒరిజినల్ పత్రాలతో ఇంటర్వ్యకు హాజరు కావాలన్నారు.

# 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణం







- చాట్ పూజ ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన
- పటాన్చెరు ఎం.ఎల్.ఏ. గూడెం మహిపాల్ రెడ్డి

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా**
ఉత్తర భారతీయులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేసిన ఛట్ పూజ ఉపవాస దీక్షలను ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల చెందిన ఉత్తర భారతీయులు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారని తెలియజేశారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు.. సాకి చెరువు కట్ట పైన 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవానుని దేవాలయం నిర్మాణానికి శుక్రవారం ఉదయం 07:00 గంటలకు భూమి పూజ నిర్వహించబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు అఫ్జల్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయలేని దద్దమ్మలు కాంగ్రెస్ - టీఆర్ఎస్ పార్టీలు



- గుండ్ల చెరువు అభివృద్ధిని మరిచిన నాయకులు
- రైతుల గోస మీకు తాకుతుంది

**కబురు న్యూస్,జమ్మికుంట నవంబర్ 7**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట-జగ్గయ్యపల్లె శివారులోని గుండ్ల చెరువు గత ఆరు నెలలుగా మత్తడి గండి పడి రైతులకు మరియు ఆబాది జమ్మికుంట- జగ్గయ్య పల్లె గ్రామప్రజలకి రాకపోకలు ఇబ్బంది అవుతున్నప్పటికీ పట్టించుకోని కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు వారి ఆధ్వర్యంలో చెరువు దగ్గర గొడవ పడడం చాలా సిగ్గుచేటని రైతుల పంట ఇంటికి వచ్చే సమయంలో కూడా మత్తడి గండిని పూడ్చి (మరమ్మతులు) చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు పండించిన పంటను వల్లభాపూర్ జగ్గయ్య పల్లెల మీదుగా జమ్మికుంట మార్కెట్కు వస్తే టాక్టర్ కిరాయిలు ఎక్కువ అవుతుందని రైతులు మున్సిపల్ చైర్మన్ కానీ, కాంగ్రెస్ నాయకులకు కానీ మొరపెట్టుకున్నప్పుడు కూడా చిన్న గండిని పూడ్చలేని దద్దమ్మలని బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలోజీడి మల్లేష్, ఆకుల రాజేందర్, ఠాగూర్ రాజేష్, కొమ్ము అశోక్, కైలాస కోటి గణేష్ , బచ్చు శివన్న, ఇటికాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్ ఏ.రామస్వామి, పోడేటి అనిల్, దార కృష్ణ, ఎర్ర వెంకటేష్, ముద్దం మధు తదితరులు పాల్గొన్నారు

## కులగణన పైరుతో కాంగ్రెస్ పార్టీ మరో మోసం

- ప్రజల వ్యక్తిగత ఆస్తుల ఇతర విషయాల్లో జోక్యం
- పొంతనలేని ప్రశ్నలతో సర్వే
- సరైన మార్గంలో సర్వేను నిర్వహించండి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశం గౌడ్



**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా**
జిన్నారం మండల కేంద్రంలో పత్రికా సమావేశం లో మాట్లాడుతూ కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను భారీ మోసం చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం జి. వెంకటేశం గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో నిర్వహిస్తున్న సర్వే పై స్పందిస్తూ.. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి భారీ మోసానికి గురి చేస్తుందని అన్నారు. కులగణన సర్వేలో భాగంగా ప్రజల వ్యక్తిగత విషయాలను అడగడం.. ఆస్తులకు సంబంధించిన విషయాలను అడగడం.. ఇతర విషయాలను అడగడం.. ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాకపోగా.. ప్రజల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పొంతన లేని ప్రశ్నాపత్రాన్ని తయారు చేశారని అన్నారు.. కేవలం కులాలు.. వాటికి సంబంధించిన ప్రశ్నలను మాత్రమే అడిగే విధంగా సర్వే నిర్వహించాలని.. బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీలకు కూడా సర్వే నిర్వహించి అన్ని కులాల గణనీయాలకు అనుగుణంగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా

- పేదవారికి బట్టలు అందిస్తానని తెలిపిన
- తెలంగాణ రాష్ట్ర లెబర్ సెల్ వైస్ చైర్మన్ వి.ఎస్ ప్రకాష్ రెడ్డి.




**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 7**
తన నాచారం డివిజన్ లో సానిటేజర్ వర్కర్లకు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నాచారం ఐరోడ్ దగ్గర 200 వందల మందికి వస్త్రా దానం ఉదయం 10గంటలకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందమాల పరమేశ్వర్ రెడ్డి చేతులమీదుగా వస్త్రా దానం చేయడం జరుగుతుంది...మరియు కేక్ కటింగ్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుంది..కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మనవి. తెలియజేస్తున్నాను.

## పంట పొలాలలో ప్రత్యక్షమవుతున్న కొండచిలువలు..



- భయభ్రాంతులకు గురవుతున్న రైతన్నలు..



**కబురు న్యూస్,వీణవంక, నవంబర్ 7.**
వీణవంక మండలంలో మూడు గ్రామాలలో వారం వ్యవధిలోనే కొండచిలువల ప్రత్యక్షంతో రైతు సోదరులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అక్టోబర్ 30 బుధవారం నాడు వీణవంక గ్రామానికి చెందిన ఓ రైతు పంట పొలాన్ని కోస్తుండగా, హార్వెస్టర్ కట్టర్ బార్ లో ఇరుక్కునగా, రైతుల సహాయంతో బయటకు తీసి వెయ్యడం జరిగింది. అది మరువకముందే, నవంబర్ 5న రాత్రి సమయంలో దేశాయిపల్లి గ్రామంలో గృహ ఆవరణలోకి రాగా,చుట్టుపక్కల వారి సహాయంతో కొండచిలువను చంపడం జరిగింది.మళ్లీ, నవంబర్ 7 గురువారం నాడు రెడ్డిపల్లి గ్రామంలో ఓ పంట పొలంలో కొండచిలువ ప్రత్యక్షం కాగా ,ట్రాక్టర్, గడ్డపార, కర్రల సహాయంతో రైతులు సమిష్టిగా కొండచిలువను హతమార్చడం జరిగింది. రైతు సోదరులు మాట్లాడుతూ.. గత 20 రోజుల నుండి ఖరీఫ్ సీజన్ వరి చేనులు కోతలు ప్రారంభం కాగా, గత రెండేళ్లుగా చెక్ డ్యాముల నిండా నీరు ఉండడంతో, ఎస్సారెస్పీ నీటి ద్వారా, వరద నీటితో పాటుగా కొండచిలువలు కొట్టుకు వచ్చి, పెద్దవిగా తయారయి,పంట పొలాలకు వస్తున్నాయని, ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు మేల్కొని, కొండచిలువలు రాకుండా, కొండచిలువలు ఉండే ప్రదేశాన్ని గుర్తించి, కొండచిలువలను సుదూరమైన అటవీ ప్రాంతాలలో వదిలివేసి, మండల ప్రజలను కొండచిలువల భారీ నుండి రక్షించాలని కోరుతున్నారు.

## మహిళా ఆరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



### - మండల వైద్య అధికారి శ్రావణ్ కుమార్...

**కబురు న్యూస్, శంకరపట్నం నవంబర్ 7**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య వైద్య శిబిరాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్ సూచించారు. గురువారం మండల ప్రభుత్వ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గల మహిళల ఆరోగ్యవంతంమైన జీవితం కోసం, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలను సేకరించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తో పాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరములో మహిళలకు అన్నీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మహిళలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మనోచిత్ర, మహేశ్వరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు...

### - పనులను పరిశీలించిన ఈ డబ్ల్యూ ఐ డిసి ఈ ఈ..




**కబురు న్యూస్, శంకరపట్నం నవంబర్ 7**
ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఈ వ్యాబ్యు ఐ డి సిఈ ఈ అనిత సింగ్ కాంట్రాక్టర్ హెచ్చరించారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం కేశవపట్నం లో నిర్మాణం చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపగ్నేంద్రాన్ని వఈ డబ్ల్యూ ఐ డి స అనిత సింగ్ క్షేత్రస్థాయిలో నిర్మాణం పనులు పరిశీలించి మాట్లాడారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్యశాఖకు ప్రత్యేక నిధులు విడుదల చేయడం జరుగుతుందని అందులో భాగంగా, కేశవపట్నంలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా 20 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో, 15 ఫైనాన్స్ నిధుల నుండి, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మాణం చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నాణ్యత పాటిస్తూ నిర్మాణం పనులు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మీస రమేష్, కాంట్రాక్టర్ ఎద్దాని బేగ్ , తదితరులు ఉన్నారు.

# బీసీలను మోసం చేసింది ముమ్మాటికి పాలకులే

**కబురు న్యూస్, హుజూర్ నగర్ :నవంబర్ 7**

బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య.

గత 78 ఏళ్లుగా బీసీలను మోసం చేసింది ముమ్మాటికి పాలకులేనని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.

బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ...

ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటినుంచి ఇంకొక లెక్కగా బీసీలుముందుకు సాగుతారని ఓట్లు మావే..సీట్లు మావే అని అని బీసీలను చైతన్యం చేస్తామని ఒక బీసీలనే కాకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని వెళ్తామని రాజ్యాధికారం మనదే అని చాటి చెప్పడమే మా లక్ష్యమని ఆయన అన్నారు



గత 75 ఏళ్లుగా బీసీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ వస్తుందని గత అసెంబ్లీలో 23 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉంటే ప్రస్తుత శాసనసభలో కేవలం 19 మాత్రమే ఎమ్మెల్యేలయ్యారని ఈ పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఉన్నది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలు తీవ్రంగా మోసపోయారని అవన్నీ కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని ఎస్సీలకు ఎస్సీలకు జనాభాకు అనుగుణంగా వారికి రిజర్వేషన్ ఉన్నదని మరి బీసీలు 60 శాతం ఉంటే వారి రిజర్వేషన్ల శాతం ఎంత ఉన్నదని నాలుగు శాతం జనాభాకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం ఏమిటి అని,అందువల్ల భవిష్యత్తులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అన్యాయం పైన పోరాటం చేయాల్సిన అవసరం ఎంత ఉన్నదని ఆయన అన్నారు

ఆయన వెంట రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు

# సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి.

**- గోకినేపల్లి వేంకటేశ్వర రావు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**కబురు న్యూస్, హుజూర్ నగర్ :నవంబర్ 7**

సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు అన్నారు.ఈ రోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలోనీ ఆర్డీఓ కార్యాలయం నుండి వర్తక సంఘం వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం అమరవీరుల సంస్మరణ సభ జరపడం జరిగింది. ముందుగా ఎర్ర జెండాను డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య ఎగురవేసి, అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లర్పించడం జరిగింది.అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ పెట్టుబడి దారీ దోపిడీ సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్ట జీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడం ఉద్యమాలను ఉదృతం చేయాలన్నారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీని, భూస్వాముల, పెత్తం దారుల



అణచివేతను ఓడించాలని ఆయన కోరారు. దేశంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమార్చారని, నేడు కూడా పెట్టుబడుదారే భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని అన్నారు. దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని, కోర్టులని పాలకులు తమకనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేడు దేశంలో అదానీ,అంబానీల దోపిడీ పెరిగి పోతుందని,దీనికి పాలకులు వత్తాసు ఉన్నదని ఆయన అన్నారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు పాలకులు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను నిండా ముంచుతున్నారని,ఇది తప్పుడు పద్ధతని ఆయన విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, కనీసం రైతు బీమా గాని,కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని అన్నారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన, నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రవేటీకరణ, సరలీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతోటి, దేశాన్ని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేదని, పేద ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవోద్యమంలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ,జంపాల ప్రసాద్, జార్జి రెడ్డి,పైలా వాసుదేవరావు, విక్రమ్,నీలం రామచంద్రయ్య, పోట్ల రామనరసయ్య, గడ్డం వెంకటరామయ్య, ఎల్లన్న, రాయలచంద్ర శేఖర్, మరోజు వీరన్న, యానాల మల్లారెడ్డి, చంద్రారెడ్డి,వీరారెడ్డి, జన్ను సార్ ల ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పార్టీ డివిజన్ నాయకులు అంబటి భిక్షం, పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్,డివిజన్ నాయకులు లక్మి, పావని,మరియమ్మ, సత్తమ్మ,రేష్మ, రజాక్, శ్రీను, లక్ష్మయ్య, భాస్కర్, మాలంబి,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల లో మహిళా సమైక్య (ఐకెపి)వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**కబురు న్యూస్, కుల్కచర్ల నవంబర్ 7**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గురువారం రోజు మహిళ సమాఖ్య (ఐకేపీ)వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జైంట్ కలెక్టర్ లింగ్య నాయక్, డీఎస్ఓ బాబు మోహన్, ఆర్డీవో వాసు చంద్ర.అనంతరం జాయింట్ కలెక్టర్ ని సన్మానించిన మహిళ సమాఖ్య వివో అధ్యక్షులు గాదె లక్ష్మి.ఈ కార్యక్రమం లో కులకచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ,ఎంపీడీఓ రామకృష్ణ ,ఎమ్మార్వో మురళీధర్, ఏ.పి.యమ్ శోభా, ఎంపీఓ భాస్కర్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి చెనిమిళ్ళ ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, యువ నాయకులు కుమ్మరి స్వామి, సిసి వెంకటయ్య, వివోఎస్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కబురు న్యూస్, నవంబర్ 07**

పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామ వాస్తవ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం రెడ్డి చిన్నాన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ సంజని ఇంద్రసేన్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమాన్ని నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంద్రసేన్ రెడ్డి సేవలను గుర్తు చేసినారు. డిసిసి ప్రధాన కార్యదర్శి నాగులపల్లి రామకృష్ణ , పరిగి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌర్య నాయక్, నాయకులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి మద్దతు ధర ప్రకటించాలి

**కబురు న్యూస్, హుజూర్ నగర్ :నవంబర్ 7**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలని, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో మండల కమిటీ సమావేశం నందిపాటి మట్టయ్య అధ్యక్షా నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామనిచెప్పడంతో పాటు, సన్న వడ్లు పండించిన వారికి క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్నవడ్లు ఎక్కువగా సాగు చేశారన్నారు. వారికి బోనస్ 500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ శాతం లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారు కానీ 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతు భరోసా కిందఎకరానికి రూ.15వేలు ఇస్తామనిచెప్పి ప్రభుత్వం మాట తప్పిందని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. పత్తి



రంగు మారిందని రైతులను మోసం చేస్తూ దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని మద్దతు ధర కల్పించాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలోసిపిఎం పార్టీ మండల కార్యదర్శిలు ఎస్ కే యాకూబ్ నగేష తుమ్మల సైదయ్య దోసపాటి భిక్షం యానాల సోమయ్య బోయిళ్ల అర్జున్ బొల్లిపల్లి శ్రీనివాస్ పటాన్ మై బలి వెంకయ్య పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి..! జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**కబురు న్యూస్, పూడూరు నంబర్ 07**

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం పూడూరు మండలం చెంచుపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని తెలపాలని ఆయనసూచించారు.చెంచుపల్లిలోని భూముల సమస్యలను క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాసు పుస్తకాల సమస్యలు, ఇతర ఎలాంటి భూమి సమస్యలు ఉన్న రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుపోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు . గ్రామంలో విద్యుత్తుతీగలు పూర్తిగా కిందికి వేలాడుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా...వెంటనే స్పందించిన కలెక్టర్ విద్యుత్తు తీగలను సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ పర్యటనలో భాగంగా అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్, మామ్ పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆల్ఫాబెట్స్, నంబరింగ్ గురించి పిల్లలను అడిగి కలెక్టర్ చదివించారు.అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు.ఆకస్మిక తనిఖీలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,తహసిల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, అంగన్వాడీ టీచర్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సోల్ మార్కెటింగ్ సొల్యూషన్స్ CEO, అండ్ ఫౌండర్ నాయకంటి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం అవార్డ్స్ - 2024 బిర్లా మందిర్ ఆడిటోరియం మొదటి వర్షికోత్సవం, ఘనంగా నిర్వహించారు,







**కబురు న్యూస్,**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు , దర్శకుడు అభయ్ నవీన్ మరియు Dr. Sneha tiwari tedx speaker and celebrity physiotherapist హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు,

ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ యూట్యూబ్ షార్ట్ ఫిలిం చేసేవారు ఎంతో కష్టపడతారని వాళ్లని , తాను కూడా ఎడిటర్ గా 6 సంవత్సరాలు చేశానని , తన లాంటి ఎంతో మంది కళాకారులని ప్రోత్సహించి వారిలో నుండి మంచి టాలెంటెడ్ బయటికి తేవడమే మా యొక్క డిజిటల్ సోల్ మార్కెటింగ్ సొల్యూషన్స్ లక్ష్యం అని ఎప్పుడూ ప్రోత్సహిస్తూ వాళ్లని గుర్తించి బహుమతులు అందజేస్తామని తెలిపారు....

మొదటి బహుమతి 50 k – శివ మణి – మనసారా షార్ట్ ఫిలింరెండవ బహుమతి 25k - X¥ - Last Minute% షార్ట్ ఫిలిం మూడవ బహుమతి 10% – గంగాధర్ – డియర్ కావ్య, ఈ కార్యక్రమానికి డిజిటల్ సోల్ మార్కెటింగ్ సొల్యూషన్ యాజమాన్యం పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## మలేషియా లో డప్పు ప్రదర్శన కు అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ కు ఆహ్వానం





**కబురు న్యూస్, హుజూర్ నగర్ :నవంబర్ 7**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలు పురస్కరించుకొని మలేషియాలోని తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ నెల 8,9,10వ తేదీలలో సాంస్కృతిక కార్యకమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యకమానికి తెలంగాణ డప్పు గుండె చప్పుడు అయినా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ కు ఆహ్వానం అందింది.మలేషియాలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యకమాలలో భాగంగా డప్పు సతీష్ అమరవరపు డప్పు ప్రదర్శన నిర్వహించనున్నారు ఇందుకు గాను ప్రధాన భూమిక అయినా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ సారధ్యంలో పేరిని రాజ్ కుమార్, కంతి దిలీప్ లు బయలుదేరి వెళుతున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో మంచి, చెడు కార్యకమాలకు వేసే డప్పు దరువుకు నేడు అంతర్జాతీయ కీర్తిని తీసుకువస్తున్న జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ ను మనమందరం అభినందించాల్సిందే. అతనికి ఇంకా మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటూ, తెలంగాణ జానపద ప్రజా కళారూపాలు వర్ధిల్లాలని మనసారా దివిద్దాం.

# సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్

» ముఖ్యమంత్రి కృషి, పట్టుదలతో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి
» కాంగ్రెస్ కు ప్రజలంతా అండగా ఉండాలి..
» సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు
» కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 7**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కమ్ముకున్న చీకట్లను పారద్రోలి రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మహనీయుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. దీంతో వ్యవసాయాన్ని రైతులు పండుగలా చేసు కుంటున్నారని చెప్పారు. రైతులు రాజులుగా బతుకుతున్నారని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషివల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కులగణన, ఇంటింటికి కుటుంబ సర్వే లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**కబురు న్యూస్,ఉప్పల్ నవంబర్ 7**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే ను గురువారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గం లో ఉప్పల్ భారత్ నగర్ లో డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు తో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,లింగంపల్లి రామకృష్ణ ,ఆకారపు అరుణ్ ,దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,లూకాస్ , అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్,విట్టల్ నాయక్ ,నవీన్ యాదవ్ ,పాలడుగు లక్ష్మణ్ ,బాబు రావు ,పుష్పలత ,జమీలా బేగం ,కవిత ,రేణుక కిషోర్ భాను ,బాకారం అరుణ్ ,సాయి ,చోటు ,సుమిత్ పాల్గొన్నారు.

## మూసి ప్రక్షాళనలో మొదటి అడుగు మూసి పునర్జీవ యాత్రలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి



:- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- మూసి పునర్జీవయాత్ర ఏర్పాట్ల ను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**కబురు న్యూస్, భువనగిరి నవంబర్ 7**
మూసిప్రక్షాళనకు మొదటి అడుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలో మూసి పరివాహక ప్రాంతంలో రేవంతన్న నిర్వహిస్తున్న మూసి పునర్జీవ యాత్ర ను విజయవతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగెం సమీపంలో ఉన్నటువంటి భీమ లింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించే ప్రాంతాన్ని,అక్కడ జరిగే ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.రేపు ఎనిమిదోవ తేదీ శుక్రవారం ఉదయం 11:00 గంటలకు మూసి ప్రక్షాళన లో మొదటి అడుగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొనాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

# మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితి గతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం

:- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కబురు న్యూస్, భువనగిరి నవంబర్ 7**
మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్రను పురస్కరించుకొని గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా సంగం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసి ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు.



సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టమైనప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. మూసీ పరివాహక రైతులు, ప్రజలు, కులవృత్తుల ఈతి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసి పాదయాత్ర చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది ఈరోజు మూసి వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని దుద్దీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్ధీకరణ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు .దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరు మీద 50 వేల కోట్ల రూపాయలు, కాలేశ్వరం పేరు మీద లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని ,కానీ మురికి కూపంగా మారిన మూసీ నది మాత్రం గుర్తుకు రాలేదని అన్నారు.ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి . సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, డిపిఓ సునంద రోడ్లు భవనాల శాఖ నల్గొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పట్టణంలో పెండింగ్ పనుల 4 కోట్ల 50 లక్షల నిధుల మంజూరు కి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషి



**కబురు న్యూస్, భువనగిరి నవంబర్ 7**
ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించి పెండింగ్ పెట్టిన టవర్స్ పనికి మంత్రివర్యులు బట్టి విక్రమార్క తోటి మాట్లాడి ప్రతి కాంట్రాక్టర్కు 4కోట్ల 50 లక్షల పెండింగ్ బిల్లులను ఇప్పించి భువనగిరి లోని మెయిన్ రోడ్ లో గల టవర్స్ కు 33 కెవి 11 కేవీ లైన్ల ను కలుపుతున్న పనులను భువనగిరి శాసనసభ్యులు కుభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. మెయిన్ డోర్ లో టవర్స్ కు లైన్ ను కలపడం వల్ల భువనగిరి పట్టణంలోని పహడి నగర్ బంజర హిల్స్ ఓంకార్ నగర్ తాతానగర్ విద్యానగర్లలో ని ప్రజలకు ఇండ్ల పైనుండి వెళ్లే రైలు వైరును మెయిన్ రోడ్డు గుండా వెళ్లే టవర్స్ పై నుండి కలపడం జరుగుతుంది. దీని ద్వారా ఆ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది అని అన్నారు ఇట్టి పనిని 45 రోజులలో పూర్తి చేయాలని చెప్పి విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది.వారు కూడా వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి భువనగిరి పట్టణంలో ఉన్న మెయిన్ రోడ్ లో ఉన్న స్తంభాలను తొలగిస్తామని చెప్పి ఎమ్మెల్యే కి చెప్పడం జరిగింది. పట్టణంలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను కూడా అంచెల వారిగా పూర్తిచేసి బోనగిరి పట్టణాన్ని సుందరీ కరణ లో భాగంగా చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఉజ్వల పార్కుకు వెలిచాల పార్కుగా పేరు పెట్టాలి..

- జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..
-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు
- కాంగ్రెస్ నేతల వినతి



**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 7**
కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు. ఇది కరీంనగర్ కే ప్రస్తుతం తలమానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యటకంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఉజ్వల పార్కుకు పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా,. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పిలుస్తారనీ తెలిపారు.కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జగపతిరావు కరీంనగర్‌లో అడవుల శాతం (%) తక్కువగా ఉన్నందున అతను చాలాసార్లు లోతైన ఆలోచన చేసి కరీంనగర్ ఉజ్వల పార్కు ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. జగపతిరావుకు మొక్కలు అన్న చెట్లన్న ఎంతో ప్రాణమని, ఆయన ఇంట్లో మొక్కలతో ఒక పెద్ద నందన వనమే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రజల్లో మంచి పేరును జగపతిరావు పేరును కరీంనగర్ ఉజ్వల పార్కు పెట్టాలని మంత్రిని కాంగ్రెస్ నాయకులు కోరారు.

# సంస్థాగత ఎన్నికల పై దిశా నిర్దేశం...

▲ తెలంగాణ లో బి జె పి కి మంచి ఆదరణ..
▲ కార్యకర్తలే బి జె పి కి బలం..
▲ రానున్న ది బి జె పి ప్రభుత్వమే..
▲ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..




**కబురు న్యూస్,నవంబర్ 7**
తెలంగాణలో బీజేపీ పార్టీకి మంచి ఆదరణ వస్తుందని 100 మందిని సంప్రదిస్తే 90మంది సభ్యత్వం తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్రధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు..ఇందులో భాగంగా గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గం రాజ రాజేశ్వరి గార్డెన్ లో జరిగిన బీజేపీ రాష్ట్ర స్థాయి ఎన్నికల వర్క్ షాపు లో పాల్గొన్న కిషన్ రెడ్డి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీని ఆదరించారని పేర్కొన్నారు. సంస్థాగతంగా బలోపేతం అవుతూనే ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,మహిళలు,యువత తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయ్ ప్రైవేట్ ఆల్బమ్


## దుల్కర్ బ్యూటీ జాస్లీన్ రాయల్ దేరవకొండ రోమాన్స్

కబురు సినిమా నవంబర్ 7..
సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే కూడా ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. అయితే హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫోటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.

# షారుక్ ఖాన్‌కు బెదిరింపులు

కబురు సినిమా నవంబర్ 7..
బాలీవుడ్ ఫిల్మ్ స్టార్ షారుక్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చాయి. 50 లక్షలు ఇవ్వాలంటూ ఓ గుర్తు తెలియని వ్యక్తి .. షారుక్‌ను బెదిరించినట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. బాంద్రా పోలీసు స్టేషన్‌లో దీనిపై కేసు నమోదు అయ్యింది. గుర్తు తెలియని వ్యక్తిపై ఆ కేసును రిజిస్టర్ చేశారు. భారత న్యాయ సంహితలోని 308(4), 351(3)(4) సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు.చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్ నుంచి నేరుగా ముంబై పోలీసులకే బెదిరింపు కాల్ వచ్చింది. ఫైజాన్ అనే యువకుడి ఆ బెదిరింపు ఫోన్ కాల్ చేసినట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో కూడా షారుక్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. పఠాన్, జవాన్ సినిమాలు హిట్ కొట్టిన తర్వాత ఆ కాల్స్ వచ్చాయి. ఇటీవల మరో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు ఫోన్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆ బెదిరింపులకు పాల్పడింది. కృష్ణ జింకను చంపిన కేసులో.. బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌ను వెంటాడుతున్నది. ఆ గ్యాంగ్ అతని వద్ద 5 కోట్లు డిమాండ్ చేసినట్లు తెలిసిందే.






# అదిరిన 'థగ్ లైఫ్' టీజర్

## జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు

కబురు సినిమా నవంబర్ 7..
లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి రీలీజ్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాజ్ కమల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్నాడు.

# అనుష్క బర్త్‌డే స్పెషల్...

## ఘాటి ఫస్ట్ లుక్ రిలీజ్



కబురు సినిమా నవంబర్ 7..
టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నేడు షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే నేడు అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శు భాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.

# హనుమాన్ ఆలయంలో జాన్వీ కపూర్ పూజలు

కబురు సినిమా నవంబర్ 7..



అతిలోకసుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్‌కు తన తల్లి మాదిరిగానే భక్తి ఎక్కువనే విషయం తెలిసిందే. ఈ విషయం ఆమె ఇటీవల కొన్ని ఇంటర్వ్యూలలో కూడా చెప్పారు. ఇంట్లో పూజలు, షూటింగ్స్ లేనప్పుడు ఆలయాలకు వెళుతుంటానని జాన్వీ కపూర్ పలుమార్లు చెప్పి ఉన్నారు. ఇదంతా తను, తన చెల్లెలు.. అమ్మని చూసే నేర్చుకున్నామని కూడా జాన్వీ వెల్లడించింది. అందుకే.. తనకు సమయం దొరికిన ప్రతిసారి తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి వెళుతుంటుంది జాన్వీ. రీసెంట్‌గా కూడా ఆమె తిరుమలలో దర్శనమిచ్చింది. ఇక ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్న ఓ ఆంజనేయ స్వామి గుడిలో మెరిసింది జాన్వీ కపూర్. ఆ వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం జాన్వీ కపూర్ సౌత్‌లో బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ సరసన 'దేవర' అనే చిత్రంలో నటించిన ఆమె.. మరో స్టార్ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన16 అనే చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైంది. మరో రెండు, మూడు ప్రాజెక్ట్‌లు డిస్కషన్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. వీటి కోసం హైదరాబాద్‌లోనే మకాం వేసిన జాన్వీ కపూర్.. తాజాగా హైదరాబాద్, మధురా నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సినిమాల విరామ సమయంలో తరచూ ఆలయాలను సందర్శించే జాన్వీ కపూర్ మధురా నగర్ ఆంజనేయ స్వామి గుడిని దర్శించి పూజలు నిర్వహించింది. పూజ అనంతరం అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. జాన్వీ కపూర్ ఆలయానికి వచ్చిందని తెలిసి, ఒక్కసారిగా గుడి దగ్గరకు అభిమానులు భారీగా చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అక్కడి స్థానికులు సైతం పోటీ పడ్డారు. తనని చూడడానికి వచ్చిన వారిని జాన్వీ కూడా ఆప్యాయంగా పలకరించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. రామ్ చరణ్ సరసన నటించే సినిమా కూడా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మరో వైపు కోలీవుడ్‌లోనూ జాన్వీ ఓ సినిమాకు సైన్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆ వివరాలు త్వరలోనే తెలియనున్నాయి.

# నాని చిత్రం 'ది ప్యారడైజ్'



కబురు సినిమా నవంబర్ 7..
'దసరా'తో ప్రేక్షకుల్ని మెప్పించారు నాని – శ్రీకాంత్ ఓదెల. అదే కలయికలో మరో చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే కథ అని సమాచారం. ఈ చిత్రానికి 'ది ప్యారడైజ్' అనే పేరుని ఖరారు చేసినట్టు సినీ వర్గాలు బుధవారం అధికారికంగా ప్రకటించాయి. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో రక్తపాతం, హింస, గన్స్ కీలకమని చిత్ర వర్గాలు తెలిపాయి. శ్రీకాంత్ ఓదెల తొలి చిత్రం 'దసరా' కూడా ఇలాంటి మాస్ అంశాలతో రూపొందిన విషయం తెలిసిందే. ఈసారి ఆ మోతాదు మరింత ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ జనవరి నుంచి ప్రారంభం కానున్నట్టు సమాచారం. నాని కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి.

## పుష్ప2కి తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్

కబురు సినిమా నవంబర్ 7..
అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. ఈ సినిమా విడుదలకి ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ ఆఫ్‌కి సంబంధించి పనులు అన్ని పూర్తి అవ్వగా సెకండ్ పార్ట్‌లో ఐటం సాంగ్ మినహా మిగత అన్ని పనులు పూర్తి అయినట్లు తెలుస్తుంది. అయితే ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక షాకింగ్ బయటకు వచ్చింది. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నచ్చని సుకుమార్ మళ్లీ చేయమని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఎడిటింగ్, డబ్బింగ్ పనులు ఇంకా పెండింగ్ ఉండడంతో ఈ పనిని థమన్‌కు అప్పగించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే థమన్ కూడా కొన్ని బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లను సుకుమార్‌కి వినిపించినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమా విడుదలకు 29 రోజులో ఉండడంతో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా స్టార్ట్ అవుతున్నాయి. ఇప్పటికే ఈ ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా రికార్డు సేల్స్‌తో బుకింగ్స్ అవుతున్నాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన్న హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com